# ఆడదాని మనసు

విజయలక్ష్మి మురళీధర్

విశాలమైన ఆ బెడ్ రూమ్‌లో ఫోమ్ బెడ్స్ మీద దిండునానుకుని పుస్తకం చదువుతున్న గీత చిన్న నిట్టూర్పుతో పుస్తకాన్ని పక్కన పెట్టేసింది.

అందులోని ఒక కథ చదవగానే మనసంతా వికలమయింది. ఆ కథలో హీరోయిన్‌కీ తనకీ చాలా పోలికలున్నాయనిపించింది.

ఆ హీరోయిన్ పెళ్ళయి కాపురం చేసుకుంటూ వుంటుంది. కానీ రోజులు గడుస్తున్న కొద్దీ ఆ దంపతుల మధ్య దూరం పెరిగిపోతుంది. భర్త ఉద్యోగిగా తన బాధ్యతను ఎంత నైపుణ్యంతో నిర్వర్తిస్తాడో గృహస్తుగాఅతని బాధ్యతను నిర్వర్తించడంలో ఉత్తీర్ణుడు కాలేకపోతాడు. వారిద్దరి మధ్య వున్న ఎడబాటు ఆమెని పిచ్చిదాన్ని చేస్తుంది. తీరని కోరికలు ఆమెలో అగ్నిజ్వాలల్ని సృష్టిస్తాయి. భర్త వున్నా వంటరి తనంతో కాల్చేయబడుతూ జీవితంలో అన్నీ వున్నా ఏదోలోటు అనిపించే నిర్లిప్తతతో కాలాన్ని మౌనంగా నెట్టుకుంటూ పోతున్న ఆమె జీవితంలోకి అకస్మాత్తుగా ఒక కొత్త మనిషి ప్రవేశిస్తాడు. ఆమెకి సంపూర్ణ జీవితాన్ని అందిస్తానని చెయ్యి ముందుకు చాస్తాడు. కానీ ఆమె సమాజపు కట్టుబాట్లూ నీతి నియమాల మధ్య ఊగిసలాడుతూ, మానసిక సంఘర్షణకి లోనవుతుంది.

అంతా ఊహలతో నిండివుంటాయనుకునే కథలలో కూడా ఎంత సత్యం వుంటుందీ! జీవితంలోంచే కథలు పుట్టుకొస్తాయన్న దాంట్లో ఎంత నిజం వుందీ!

దీర్ఘంగా నిట్టూరుస్తూ పక్కకి తిరిగిన గీత కళ్ళు గడియారం మీద పడ్డాయి. సాయంత్రం ఆరవుతోంది. ఎవరో స్నేహితుల ఇంట్లో గెట్ టు గెదర్ పార్టీ వుంది. తయారుగా వుండమని పొద్దున్న భర్త చెప్పాడని గుర్తొచ్చింది.

నిదానంగా లేచి, చిక్కులుపడ్డ పొడుగాటి కురులని విడదీసింది. స్నానం చేసి మంచి చీర కట్టుకుంది. బొట్టు సరిదిద్దుకుంటున్న గీతకి అద్దంలో ఎవరో కొత్త గీత కనిపించినట్లయింది. సరిగ్గా అద్దంలో చూసుకుని కూడా చాలా రోజులయింది.

తనకి తను చాలా అందంగా కనిపించింది. ఆమె అందానికీ ఆమెలోని నిర్లిప్తతకీ ఎక్కడా పొత్తు కుదరటం లేదు.

అలా తన ప్రతిబింబాన్ని చూసుకుంటున్న గీతలో ఎందుకో ఛాలా రోజుల తరువాత కొత్త ఉత్సాహం కలిగింది. కావాలని వాలుజడ వేసుకుంది. ముంగురులని నుదుటిమీదికి కొద్దిగా లాగింది. వాలుకనుల కొసలని కాటుకతో దిద్దింది. వంటికి స్ప్రే చేసుకుంది.

ఇప్పుడు శ్రీరామ్ ఏమంటాడో చూద్దాం అనుకుంటూ తెలియని ఆనందంతో భర్త రాక కోసం ఎదురు చూడసాగింది.

చెప్పిన టయిముకే వచ్చాడు శ్రీరామ్. కానీ ఆమె ఆశించినట్లుగా ఆమె వైపు కన్నెత్తిచూడలేదు. ఆమె అలంకారాన్ని గమనించలేదు.

గాలి తీసేసిన రబ్బరు బొమ్మలా అయింది ఆమె పరిస్థితి. తనని కనీసం పలకరించనయినా పలకరించకుండా హడావిడిగా భర్త లోపలికి వెళ్ళిపోతుంటే గుండెల్నెవరో పిండేసినట్లయింది.

ఆమెకది మొదటి అనుభవం కాదు. పెళ్ళయిన రెండేళ్ళలో కొన్ని వందలసార్లు అలా చిన్నబుచ్చుకోవడం జరిగింది. అయినా ఆమె అలా ఎప్పటికప్పుడు కొత్తగా బాధపడుతూనే వుంటుంది.

శిలలా నిల్చుండిపోయిన గీతని పిలుచుకుంటూ లోపలికెళ్ళిపోయిన అతను మళ్ళీ తిరిగి వచ్చాడు.

''గీతా డియర్. నేను అర్జంటుగా బాంబే వెళ్ళాలి. నా సామాన్లు ప్యాక్ చేయిస్తావా?''

ఆమెలో చలనం లేదు. కానీ బుర్ర వేడెక్కిపోయేంత ఆవేశం కలుగుతోంది. పిడికిళ్ళు బిగుసుకున్నాయి. మనసుకుత కుత లాడిపోతోంది.

ఆమె కదలకుండానే, శ్రీరామ్ లగేజ్ తయారయింది. ఏపని అయినా చేయడానికి ఆ ఇంట్లో కావల్సినంత మంది నౌఖర్లు వున్నారు.

పూర్తిగా తయారయి బయటికి వెళ్ళడానికి ఆమెని దాటుతూ, ''బహుశ మూడు నెలల క్యాంపు పడుతుంది'' అతి మామూలుగా చెప్పాడు.

''నేను కూడా వస్తానయితే'' గుండెలు భగభగ మండుతుండగా అడిగింది.

''ఓ. నో. అక్కడ నేను బిజినెస్ మీటింగ్స్‌లో బిజీగా వుంటాను. నీకు బోర్ కొడుతుంది. ఇక్కడయితే నువ్వు ఆఫీసుకెడతావు టయిమ్ పాస్ అవుతుంది'' అంటూ ఆమెని దాటేశాడు.

''ఛీ'' అనుకుంటూ తల బాదుకుని పక్కనున్న సోఫాలో కూలిపోయింది.

ఆమెలో ఉక్రోషం లోకం మీద కోపం. తీరని తాపం తీరని దాహంలా గుండెల్ని ఎండిపోయేట్టు చేస్తోంది.

వంటరిగా కూర్చుని కుళ్ళి కుళ్ళి ఏడ్చింది.

రాత్రంతా అలా ఏడుస్తూనే వుంది.

అలా రాత్రుళ్ళు ఏడవటం ఆమెకది మొదటిసారి కాదు.

గీత ఈ దేశంలోని అందరి ఆడపిల్లల్లాగే చదువు పూర్తికాకుండానే తన భావి వైవాహిక జీవితం గురించి కలలు కనేది. ఓ అందమైన భర్త పూరి గుడిసయినా సరే తమకంటూ ఓ ఇల్లూ, తమ ప్రేమ ఫలాలయినటువంటి చిన్నారి పాప, బాబు.

ఇటు గీత కలలు కంటుండగానే తండ్రి ఓ సంబంధం తీసుకొచ్చాడు. పెళ్ళి కొడుకు చాలా మంచివాడు. లక్షాధికారి. తరగని ఆస్తి. ఒక్కడే కొడుకు. అలా అన్నీ ప్లస్ పాయింట్లే వున్నా, గీత వయసుకీ అతని వయసుకీ దాదాపు పదిహేనేళ్ళ వార వుండటం మైనస్ పాయింటే.

ఎంత మైనస్ పాయింటయినా, అతని హోదా అంతస్తు ముందు ఆ పాయింట్ కాస్తా తుడిచి పెట్టుకుపోయింది.

అటువంటి సంబంధం ఈ జన్మలో తేవడం అసంభవం అన్న గట్టి నమ్మకం గల గీత తల్లితండ్రులు అవసరమున్నా లేకపోయినా తొందరపడి ఆ పెళ్ళి చేసేశారు.

''ఏమ్మా నీకీ సంబంధం ఇష్టమా?'' అని ఎవరూ గీతని అడగలేదు. అడిగినా జవాబు చెప్పలేక పోయేదేమో!

ఆ వయసు అలాటిది మరి.

బంధువులూ దగ్గిర వాళ్ళూ భర్త ఐశ్వర్యం గురించి చెప్పుకుంటుంటే గర్వపడింది. తాళికట్టే సమయానికే బట్టతల వున్న శ్రీరామ్‌ని చూసి నోళ్ళు నొక్కుకున్నారు కొంతమంది.

అది గీతకి కనిపించలేదు.

తనకి పెళ్ళి అవుతోంది అని మాత్రం తెలుసు.

శ్రీరామ్ మంచివాడే, భార్యని చంటిపాపలా చూసుకున్నాడు. తన ఇంట్లో అన్ని అధికారాలూ ఇచ్చి కొత్త లేకుండా చేశాడు. ఆమెని ఆదరించాడు. కానీ అతని ఆదరణ పొందుతున్నా కూడా తనకి కావలసిన లాలన పొందలేక పోతున్నట్లు, ఏదో లోటు తమ సంసారిక జీవనంలో వుందని రోజులు గడుస్తున్న కొద్దీ తెలుసుకోసాగింది.

ఏదో తీరని తాపం. తనకింకా ఏదో కావాలి. అది ఏమిటో తెలియదు.

అసంతృప్తితోనే ఆమె జీవితం గడిచిపోతోంది.

**అతను మంచివాడు. నవ్వుతూ మాట్లాడతాడు. ఆమె అంటే అతనికి చాలా గౌరవం. రోజూ తప్పకుండా అతనితో మాట్లాడతాడు. అతను మాట్లాడకపోతే ఆమెకే ఏదో వెలితిగా వుంటుంది. తలవంచుకున్న ఆమెను చూసాడు**

పెళ్ళయ్యాక, భర్తలో ఏ లోపం వున్నా, అత్తింట్లో ఏ లోటుపాట్లు వున్న కడుపులోనే దాచుకోవాలి తల్లీ అని సాగనంపుతూ కన్నతల్లి చెప్పిన మాటల్ని తు.చ. తప్పకుండా పాటించడం మొదలు పెట్టింది.

తన బంగళా, ఆ బంగళాలోని కుషన్ తీవాసీలూ, నౌఖర్లూ చాకర్లనీ, ఆ ఇంట్లోని సంపదనీ అనుభవిస్తూ గడపేసింది చాలా రోజులు.

అందరూ గీత చాలా అదృష్టవంతురాలన్నారు.

రాను రానూ శ్రీరావ్ ఇంటికి మరీ ఆలస్యంగా గడిపేయడం ఆమె దినచర్య.

ఎవరికయినా తనలోని వేదనని చెప్పాలని వున్నా, ఈ దేశంలో అలాటివి చెప్పకోవడం తమని తాము చులకన చేసుకోవడంతో సమానం కాబట్టి కన్నతల్లితో కూడా చెప్పకునే ధైర్యం చేయలేదు ఆమె.

శ్రీరావ్‌కి భార్యగా చేశారు. అలాగే బ్రతకమన్నారు. కిక్కురు మనకుండా మంచి గృహిణిగా నటిస్తోంది ఆమె.

కానీ అంతటి వైరాగ్యాన్ని, ఆమె జీర్ణించుకోలేక పోయింది. తనకి ఏదో ఓ వ్యాపకం వుండాలి. అందుకే ఉద్యోగం చేయసాగింది.

కార్లు వున్నా బస్సులోనే ప్రయాణం చేస్తుంది. ఆమె శరీరం అలిసిపోవాలి. కనీసం ఆ అలసటతో నిద్రపడుతుందేమోనని ఆమె ఆశ.

ఏ పుస్తకం తిరగేసినా ఆడామగా కలిసి వున్న ఫోటోలే; ఏ సినిమా చూసినా ప్రేమ కథే వుంటుంది. ఏ కథ చదివినా రెండు ప్రేమించే హృదయాల కలయిక లేక శృంగార రసంతో నిండివున్న సన్నివేశాలే. ఏ పాటవిన్నా ప్రేమరసమే వినిపిస్తుంది.




రాసాగాడు. ఇంతకు ముందు కనీసం దగ్గరకు తీసుకునేవాడు. ఇప్పుడది కూడా కరువయింది. నెలకిరవై రోజులు టూర్లమీదా వుంటున్నాడు.

అతను ఆఫీసునించి ఇంటికి వస్తాడన్న తలంపుతో ఆమె అదోరకపు ఉద్వేగాన్నీ ఆవేశాన్ని పొందుతుంది. అతను తనను దగ్గరకు తీసుకుంటాడనీ, తన చెంపలని నిమురుతాడనీ, గుండెల్లో దాచుకుంటాడనీ ఎదురు చూడటం ఆమె అలవాటు. కానీ, ఇంటికి రాగానే అతను చూపించే ఉదాసీనత ఆమె ఆవేశాన్ని చల్లార్చేయడం పరిపాటు.

కోరికల్ని అణగార్చుకుని ఏ సౌఖ్యమూ లేకుండానే

అవన్నీ ఆమెలోని వెలితిని ఎత్తి చూపిస్తాయి. ఆమె తనువు తాపంతో మండిపోతుంది.

లోకం తీరు ఆమెలో అగ్నికి ఆజ్యం పోసినట్లవుతుంది.

భర్త లాలిత్యం ఎంతదూరం అవుతోందో అంత దాని అవసరం ఎక్కువవుతోంది.

వంటరితనం దహించివేస్తోంటే కుమిలి కుమిలి ఏడ్వటం తప్పితే ఏమీ చేయలేకపోతోంది ఆమె.

ఆ రాత్రీ అదేపని చేసింది. ఏడ్చి ఏడ్చి ఎప్పుడు నిద్రపట్టిందో ఆమెకే తెలియలేదు.

లేచేసరికి చాలా పొద్దుపోయింది.

ఆఫీసుకి టయిమయిందని ఆదరా బాదరా

తయారయ్యింది.

ఆఫీసులో అడుగుపెడ్తుతూనే రవి ఎదురయ్యాడు. ఎదురయ్యాడనేకంటే ఎదురుచూస్తూ వున్నాడంటే బావుంటుందేమో!

అతను పలకరించగానే గీతకి ఏదో పన్నీటి జల్లు జల్లినట్లయింది. సేదదీరి నట్లయింది "హలో" అంటూ తన రూమ్‌లోకి వెళ్ళిపోయింది.

అందరూ వెళ్ళిపోయారు. ఆమెకి సీట్లోంచి లేవ బుద్ధికాలేదు. కళ్ళు మూసుకుని దొరకని ప్రశాంతత కోసం వెతుక్కోసాగింది.

కళ్ళు తెరిచేసరికి, ఎంతసేపటినించి నిల్చున్నాడో ఎదురుగా రవి, ఆర్ద్రతతో నిండిన అతని చూపుని తట్టుకోలేక కళ్ళు దించేసుకుంది.

"పదండి" అన్నాడు.

ఆశ్చర్యంతో చూసింది.

చెయ్యిపట్టుకుని లేపాడు బలవంతంగా.

అది తప్పుగా అనిపించకపోగా, అతనలా చనువు తీసుకోడం ఎందుకో నచ్చింది గీతకి.

రెస్టారెంట్ వైపుకి దారి తీశాడు. లైటు కాస్త తక్కువగా వున్న కార్నర్‌లో కూర్చున్నారు. రెండు టిఫిన్లకీ, ఐస్‌క్రీమ్‌కి ఆర్డర్ చేశాడు వద్దంటున్నా.

నిన్న తను చదివిన కథలో, హీరోయిన్ని ఆరాధించే రెండో మనిషిలాటి వాడు కాదుకదా అన్న చిన్న అనుమానం వేసింది గీతకి.

ఎందుకో గుండె లయ తప్పినట్లయింది.

అతను మంచివాడు. నవ్వుతూ మాట్లాడతాడు. ఆమె అంటే అతనికి చాలా గౌరవం. రోజూ తప్పకుండా ఆమెతో మాట్లాడతాడు. అతను మాట్లాడకపోతే ఆమెకే ఏదో వెలితిగా వుంటుంది.

తలవంచుకుని ఐస్‌క్రీమ్ తింటున్న ఆమెని సూటిగా చూస్తూ

"గీతా మిమ్మల్నొకటి అడుగుతాను"

చివ్వున తలెత్తింది. అంత సీరియస్‌గా అతనెప్పుడూ మాట్లాడడు.

"నిన్న మీరు బాగా ఏడిచారా?" అతనడిగే తీరుకి ముందు రోజు దుఃఖం సుళ్ళు సుళ్ళుగా గుండెల్లో మళ్ళీ పేరుకో సాగింది.

అతనలా అడుగుతోంటే తన గురించి పట్టించుకునే ఆత్మీయులున్నారన్న భావన కలిగి కళ్ళలో రెండు నీటిబొట్లుగా నిలిచింది.

ఆమె జవాబేమి ఇవ్వలేదు.

"నన్ను మరీ పరాయివాడిని చేసేస్తున్నారు".

ఆమె మళ్ళీ మాట్లాడలేదు.

"మిమ్మల్నడిగే హక్కూ, చనువూ నాకు లేదంటారా?"

అంత పర్సనల్‌గా ఇంతకు ముందెప్పుడూ అతను మాట్లాడలేదు.

కొత్తగా అనిపించింది గీతకి.

"ఎందుకు నా గురించి అనవసరంగా టయిము వేస్టు చేసుకుంటారు?" ఆమెలోని నిర్లిప్తత అలా అడిగింది.

"ఎందుకంటే ఏమి చెప్పను? కొందరిని చూస్తే ఆత్మీయత, అనుబంధం లాటివి తలెత్తుతాయి. మీరంటే నాకదే భావం వుంది"

"నాకు పెళ్ళయిందని తెలిసి కూడా అభిమానిస్తున్నారా?"

"పెళ్ళయినవారిని అభిమానించకూడదని, ఆరాధించకూడదని ఎక్కడా రూలు లేదే. అలాగే పెళ్ళయిపోయిన వారు భర్తని తప్ప ఇంకెవరినీ అభిమానించకూడదనీ రూలు లేదే".

"రవీ!" చటుక్కున అతని వైపు చూసింది.

చిరునవ్వు నవ్వుతున్న అతని కళ్ళలోకి చూడలేక తలదించుకుంది. ఆమె గుండెలు వేగంతో ఎగసెగసి పడుతున్నాయి. అతనేం మాట్లాడుతున్నాడో బుర్రకెక్కడం లేదు.

అంతవరకు ఆమె కళ్ళలో నిలిచివున్న కన్నీటిబొట్లు, టప్‌మని టేబిల్ మీద పడ్డాయి.

అతను ఖంగారు పడ్డాడు.

"గీతా మిమ్మల్ని ఇబ్బంది పెట్టానా పోనీ ఒక్కసారి రవీ నువ్వంటే నాకిష్టం లేదు అని చెప్పండి నా పిచ్చిని మానుకుంటాను"

ఖంగారుగా అతనివైపు చూసింది. అతను దూరమయిపోతాడేమోనని భయం వేసింది.

'రవీ నువ్వంటే నాకెంతో ఇష్టం. నాలో ప్రాణాన్ని నిలుపుతున్నది నువ్వే'నని చెప్పాలని వుంది ఆమెకి.



## నిర్ణయం

"ఇంతకుముందు నన్ను మీరు రంభ, వూర్వసి, మేనక అంటూ నన్ను తెగ పొగిడేవారు. ఇప్పుడు ముచ్చటకయినా అలా అనడం లేదేం?" ఒయ్యారంగా అడిగింది విశాలి.

"మొన్న జనవరి 1నుండి అబద్దాలు అసలు ఆడకూడదు అని ఓ గట్టి నిర్ణయం తీసుకున్నానే" చెప్పాడు భీమారావ్.

—డి.సత్యమూర్తి (అమలాపురం)

కానీ భర్త వుండగా, పరాయి మగాడంటే ఇష్టం ఏర్పడ్డం, పైగా దాన్ని బయటికి వ్యక్తం చేయడం మహా పాపం అని తెలిసిన గీత తన మనసులోని మాటని తెలుపలేక మూగగా వుండిపోయింది.

* * *

రవి గీతతో రోజూ మాట్లాడుతూనే వున్నాడు. ఆమెనించి ఏదో ఆశిస్తున్నాడని కూడా ఆమెకి తెలుసు. అతని చూపుల్లోని ఆరాధన ఆమెకి జీవితంలోని మాధుర్యాన్ని చవి చూపిస్తోంది.

అతని మాటలు మనసుకి ఉల్లాసాన్ని కలిగిస్తాయి.

ఒకసారి కాదు, రెండుసార్లు కాదు ఎన్నోసార్లు అనుకుంది శ్రీరామ్ రవిలాగా నన్ను ప్రేమిస్తే బాగుండునని.

అనుకోడమే కాదు. శ్రీరామ్ తిరిగి రాగానే అదే ఆశించింది. అతనిలో చలనాన్ని సృష్టిద్దామని ప్రయత్నం చేసింది. కానీ శ్రీరామ్ ప్రవర్తన ఆమెని భంగపడేట్లు మాత్రమే చేసింది.

* * *

రెండు రోజుల్నించి రవి కనిపించలేదు.

ఏమిటోగా వుంది.

లాన్‌లో ఒంటరిగా కూర్చుని పుస్తకం తిరగేస్తోంది. గేటు చప్పుడుకి తలతిప్పిన గీత ఎగిరి గంతేసింది రవిని చూడగానే. అతను కూడా చాలా సంతోషంగా వున్నాడు.

అతనికి ఫారెన్ వెళ్ళే ఛాన్స్ వచ్చిందనీ, సరిగ్గా నాలుగు రోజుల్లో ఢిల్లీ ప్రయాణం, తరువాత ఫ్లయిట్‌లో న్యూయార్క్ ప్రయాణమనీ, మళ్ళీ ఎప్పుడు తిరిగి వ

పెత్కారం



వస్తాడో కూడా తెలియదని చెప్పాడు.

ఆమె గుండెలు దుఃఖంతో బరువెక్కాయి.

అతనిని చూడకుండా ఎలా వుండగలదు!

అతను కూడా మౌనంగా వుండిపోయాడు.

ఆమె తేరుకుని "పదండి మా ఇల్లు చూద్దురుగాని" అంటూ లోపలికి తీసికెళ్ళింది.

ప్యాలెస్‌లాగా వున్న ఆ ఇంటిని చూస్తూ వుండిపోయాడు రవి.

"మీరు అదృష్టవంతులు" అతని మాటలకి తలదించుకుని వంటింటివైపుకి వెళ్ళిపోయిందామె. తన వైభోగం చూసి రవి కూడా మోసపోవడం ఆమెలో మళ్ళీ దుఃఖాన్ని రేపింది. నీళ్ళు నిండిన కళ్ళని తుడుచుకుని ట్రేలో కూల్ డ్రింక్స్‌ని అమర్చి హాల్లోకి వచ్చింది.

ఆ హాల్లోనే తగిలించివున్న ఆయిల్ పెయింటింగ్స్‌ని చూస్తున్నాడు. శ్రీరావ్‌ది గీతదీ పెద్దపెద్ద పెయింటింగ్స్ హాలుకి మధ్యస్తంగా అమర్చబడి వున్నాయి.

"మార్వలెస్. నిజంగా మనిషిని దించినట్లే వుంది. మీరు చాలా అందంగా కనిపిస్తున్నారు." వెనుదిరుగుతూ అన్నాడు. ఇద్దరి కళ్ళూ కలుసుకున్నాయి.

శ్రీరావ్ పెళ్ళయాక కావాలని ఆ బొమ్మల్ని గీయించాడు. కానీ ఏనాడు ఆ బొమ్మల్లోని గీతల అందాన్ని ఆస్వాదించలేదు.

"గీతా ఈ రోజు నేను ఇక్కడికి వచ్చింది ఎందుకో తెలుసా! ఓ కోరిక కోరడానికి" అలా అన్నాడే కానీ చాలా సేపు మౌనంగా వుండిపోయాడు.

గీతకి భయం వేసింది.

"ఐ లవ్ యూ గీతా. ఐ వాంట్ యూ. నువ్వు లేకుండా బతకలేను. నిన్ను వదిలి వెళ్ళలేను" అతని గొంతులో జీర, కళ్ళలో నీళ్ళు, అర్థని జాలిగొలిపే చూపులు.

ఆమె చేతిలోని ట్రే పడిపోయింది. స్థాణువులా నిల్చుండిపోయింది.

చటుక్కున ముందుకురికి ఆమె భుజాల్ని పట్టుకున్నాడు. ఆమె కళ్ళల్లోకి నన్ను నమ్ము అన్నట్లు చూస్తున్నాడు.

"నిజం గీతా, నాతో వచ్చేయగలవా? నా ఈ కోరిక మన్నించగలవా. నాది దురాశలా వుంది కదూ! మరి నేనేం చేయను, ఎన్నాళ్ళ నించో నాలో దాచుకున్న ఈ కోరికని వెలిబుచ్చకుండా వుండలేకపోయాను. నువ్వులేకుండా బ్రతకలేను"

ఆమెలో దుఃఖం పెల్లుబికింది.

అతను దగ్గరగా తీసుకున్నాడు.

అతని గుండెల్లో ఒదిగి అన్నాళ్ళూ అనుభవించిన వేదనని తీర్చుకుంటూ రోదించింది. అతను ఆమె తల నిమురుతూ వుండిపోయాడు.

"నన్నర్థం చేసుకున్నావనే అనుకుంటున్నాను. నాతో పాటూ నువ్వూ వస్తావనే ఆశిస్తున్నాను. నన్ను కనికరిస్తావు కదూ!" అంటూ దూరమయాడు అతను.

జరిగినది కలలాగా వుంది.

నిజానికి అతను అడగకూడనిది అడిగాడు.

అది ఆచరించడం సాధ్యమా!

ఒక మనిషిగా ఆమె కోరుకునే కోరికల్ని పనికిమాలిన పెళ్ళిచేసిన ఆమె తల్లితండ్రులు తీరుస్తారా!

ఎన్నో కట్టుబాట్లని సృష్టించి, ఆ గిరులని దాటద్దని ఆడదాన్ని శాసించిన ఈ సమాజానికి ఆమె బాధ, అవసరం అర్థం అవుతాయా? అర్థం అయినా ఆ అవసరాల్ని ఈ సమాజం ఎలా తీర్చగలదు?

మోడువారిన ఆమె జీవితం అలాగే అంతం కావాలా.

తీరని కోరికలతో తనువు చాలించడానికే ఆమె పుట్టిందా!

తనని ఆరాధించే ఒక మంచి మనిషిని చేరుకునేందుకు ఎన్ని అవరోధాలు?

ఆమెలో సందిగ్ధం.

ఒకచోట కావల్సినది పొందలేదు. ఇంకోచోట కావల్సినది అందుకోలేదు.

తల బద్దలయిపోతోంది.

* * *

మరునాడే రవి వెళ్ళిపోయే రోజు.

ఆలోచనలతో పిచ్చెక్కినట్లుగా వున్న ఆమె, శవంలా నడుచుకుంటూ వెళ్ళింది శ్రీరావ్ పడుకున్న గదిలోకి ఆ అర్ధరాత్రి.

అతనివైపే తేరిపార చూస్తున్న గీతకి శ్రీరావ్ తన మెడలో తాళికట్టిన క్షణాలు గుర్తువచ్చాయి.

ఒళ్ళు జలదరించింది.

పెళ్ళి పందిట్లో దద్దరిల్లుతున్న మంత్రాలు చెవుల్లో హోరు పెడుతున్నాయి.

అతని ముఖం అమాయకంగా కనిపించింది. అతనేనాడు తనని పల్లెత్తుమాట అనలేదు. తనకి అతనిచ్చిన అధికారం గుర్తుకి వచ్చింది. తన కోరికల్ని తీర్చనంత మాత్రాన అతన్ని అన్యాయంగా వదిలేసి వెళ్ళిపోగలదా! అతని పరువు ప్రతిష్టలని భంగపరచగలదా!

'నో. నో తనా పని చేయలేదు' అనుకున్న గీత ఆఖరి మాటే ఆమె నిర్ణయమయిపోయింది.

* * *

ఢిల్లీ విమానం ఇంక కొద్ది క్షణాల్లో బయలుదేరబోతోంది.

రవి తనని గ్రీట్ చేయడానికి వచ్చిన వారితో అంత ఫ్రిగా మాట్లాడడం లేదు. అతని చూపులు ఇంకా గీత కోసం ఎదురు చూస్తున్నాయి. అలా చూసి చూసి బిక్కముఖం వేసుకుని విమానం వైపు నడిచాడు. విమావం ఎగిరింది అతని గుండెల్ని బరువెక్కిస్తూ.

అతను అంతవరకు పడిన యాతనని అదే ఎయిర్‌పోర్ట్‌లో ఓ స్తంభం చాటు నించి కన్నీళ్ళు నాపుకుంటూ గీత గమనించిందని పాపం రవికి తెలియదు.

రవికే కాకుండా, తనకు తనే ద్రోహం చేసుకుందని గీతకి తెలుసు.

రవి వెళ్ళిపోతుంటే ఆమె శరీరంలోని సగ భాగం విడదీసినట్లయింది.

ఆ బాధని నిగ్రహించుకోడానికి ప్రయత్నం చేస్తూ ఇంట్లో అడుగుపెట్టింది.

ఆమెకి మిగిలిందేమిటి పాతివ్రత్యం తప్పితే!

నౌఖరు అయ్యగారిమ్మన్నారని ఓ కవరిచ్చాడు.

గీతా,

నేను మూణ్ణెల్ల క్రితం ఇంకో అమ్మాయిని పెళ్ళిచేసుకున్నాను. నువ్వు కాదనవని నా నమ్మకం. ఏం చేయను చెప్పు. ఆస్తి తరగనిది. వంశాంకురం కోసం మా అమ్మా నాన్నా ఎదురు చూస్తున్నారు. తప్పలేదు. నిన్ను బాధపెడితే క్షమించు మనస్ఫూర్తిగా మమ్మల్ని ఆహ్వానిస్తావనుకుంటున్నాను. ఆమెని తీసుకురావడానికి వెడుతున్నాను.

శ్రీరావ్.

గీత కాళ్ళు తేలిపోతున్నాయి. కళ్ళు బైర్లు కమ్ముతున్నాయి. *



**పడదు**

"సిగరెట్ అంటే పడదని కోపమనీ ఇప్పుడేగా అన్నావ్?" అడిగాడు పుల్లయ్య.

"అందుకేగా కాల్చి పారేస్తున్నా!" అన్నాడు సుబ్బయ్య.

—బి.ఎ.శర్మ (నాగార్జున సాగర్)

**పొరపాటు**

